# నల్లగొండలో 81.05 శాతం పోలింగ్

- ముగిసిన పోలింగ్
- జిల్లా కేంద్రంలో ఓటు వినియోగించుకున్న ప్రముఖులు
- పలు కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
- పలు ప్రాంతాల్లో ఏడు గంటల వరకు ఓటు వేసిన ఓటర్లు



నల్లగొండ: చెన్నకేశవ పాఠశాలలో ఓటు వినియోగించుకున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్




నల్లగొండ హెడ్ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలలో ఓటు వినియోగించుకున్న ఎస్పీ అపూర్వరావు

నల్లగొండ, నవంబర్ 30 : నల్లగొండ నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఏడు గంటల వరకు కొనసాగింది. నియోజకవర్గం వ్యాప్తంగా 2,44,446 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం వరకు 81.05శాతం పోలింగ్ జరిగింది. ప్రతి పోలింగ్ స్టేషన్లో సగటున 900 మంది ఓటర్లు ఓటు వేసేలా ఏర్పాటు చేయగా ఆయా పోలింగ్ స్టేషన్లకు సామగ్రిని తీసుకెళ్లేందుకు 85 వాహనాలు ఏర్పాటు చేసిన యంత్రాంగం 28 సెక్టార్ ఆఫీసర్ల ద్వారా 28 రూట్లల్లో పంపించారు. బుధవారం సాయంత్రం వరకు ఆయా పోలింగ్ స్టేషన్లకు వెళ్లి గురువారం జరిగిన పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పీఓతో పాటు ఏపీఓ, ఇద్దరు ఓపీఓలు విధులు నిర్వహించగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో 52 మంది మైక్రో అబ్జర్వర్లు తమ విధులు నిర్వహించి పోలింగ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇక ప్రతి పోలింగ్ స్టేషన్లో ఇద్దరు పోలీసు సిబ్బందితో 568 మందితో నిఘా పెట్టిన అధికారులు ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీతో పర్యవేక్షించడంతో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఐదు తర్వాత కేంద్రంలోకి వచ్చిన ఓటర్లు పూర్తిగా ఓటింగ్ చేపట్టే వరకు కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం ఏడు గంటల వరకు కొనసాగింది. అయితే ఓటింగ్ పూర్తయ్యాక ఆయా పార్టీల ఏజెంట్ల ఆధ్వర్యంలో ఈవీఎంలు సీల్ వేసి ఆయా రూట్లల్లో ఈవీఎంలతో పాటు వీవీ ప్యాట్లను వాహనాల్లో తీసుకొని నల్లగొండలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ కేంద్రంలోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత అన్ని ప్రాంతాల నుంచి ఈవీఎంలు వచ్చిన తర్వాత అక్కడ నుండి ఆర్వో పరిశీలన అనంతరం దుప్పలపల్లిలోని ఎస్‌డబ్ల్యూసీ గోదాముల్లోని స్ట్రాంగ్ రూమ్‌ల్లోకి తరలించి భద్రపరిచారు. ఈ నెల 3న ఉదయం ఎనిమిది గంటల నుంచి లెక్కింపు ప్రారంభించి మధ్యాహ్నం వరకు ఫలితాలు వెల్లడికానున్నాయి.

## నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

జిల్లా కేంద్రంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎన్‌జీ కాలనీలోని ఎంవీఆర్ పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకోగా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ చెన్న కేశవ మోడల్ స్కూల్ కేంద్రంలో, ఎస్పీ అపూర్వ రావు పోలీస్ హెడ్ క్వార్టర్‌లోని ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిమాదగోని శ్రీనివాస గౌడ్ వీటీ కాలనీలోని కాకతీయ కళాశాలలో ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో ఓటు వేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి ఎంవీఆర్ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంతో పాటు పలు కేంద్రాల్లో ఓటింగ్ సరళని పరిశీలించగా ఎస్పీ అపూర్వ రావు, ఆర్వో రవి సైతం పలు కేంద్రాల్లో పరిశీలించారు.



నల్లగొండో ఓటేసి సిరా చుక్క చూపిస్తున్న మహిళలు, యువతులు

## ఓటింగ్ నమోదు ఇలా..

నల్లగొండ నియోజక వర్గంలో సాయంత్రం వరకు 81.05శాతం పోలింగ్ నమోదైంది. నియోజక వర్గంలో 2,44, 460 ఓట్లు ఉండగా ఉదయం 9 వరకు 9.01 శాతం ఓటింగ్ నమోదైంది. ఆ తర్వాత 11గంటలకు 17.6శాతం ఓటింగ్ నమోదు కాగా మధ్యాహ్నం 1గంటలకు 41.60శాతం నమోదై 3గంటలకు 60.6శాతం, ఐదు గంటలకు 70.10 శాతం నమోదైంది. అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీస్ బందో బస్తు ఎన్నికల అధికారుల పటిష్ట చర్యల వల్ల నల్లగొండ పట్టణంతో పాటు కనగల్, తిప్పర్తి, నల్లగొండ మండలం, మాడ్గుల పల్లి మండలాల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆర్వో రవి తెలిపారు.



నల్లగొండ: కాకతీయ పాఠశాలలో ఓటేసి సిరా గుర్తు చూపిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి



బోయవాడలో ఓటేసిన రెడ్‌క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి దంపతులు





నల్లగొండలో తొలిసారిగా ఓటేసిన యువతి, యువకుడు



నల్లగొండలో ఓటేసేందుకు బారులు దీరిన మహిళలు



కనగల్‌లో టు వినియోగించుకున్న జడ్పీటీసీ చిట్ల వెంకటేశం దంపతులు



నల్లగొండలో..



నల్లగొండ రూరల్ : కాకుల కొండారంలో ఓటు వేసి సిరా చూపిస్తున్న ఓటర్లు



నల్లగొండ మండలం రంగారెడ్డి నగరలో ఓటర్ స్లిప్‌లు చూపిస్తున్న మహిళలు



తిప్పర్తి : సర్వారంలో బారులు దీరిన ఓటర్లు



మునుగోడు మండలం గూడపూర్‌లో ..



నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో ఓటు వేసేందుకు బారులు దీరిన ఓటర్లు



నల్లగొండలో ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన ఓటరు